దివ్యాంగులకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

సర్కిల్ కార్యాలయం వద్ద సంతకాలు సేకరిస్తున్న దివ్యాంగులు

మల్కాజిగిరి, మార్చి 4: దివ్యాంగులకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తాన్ రమేశ్ బాబు అన్నారు. మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం వద్ద దివ్యాంగులకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరుతూ సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య, మోజస్, ఈశ్వరయ్య , నాయుడు, గోవిందరాజ్, నరసమ్మ ,రమేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల అక్రమ అరెస్ట్ సిగ్గుచేటు

పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు అరెస్ట్ చేసిన అంగన్‌వాడీలు

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 4: తమ సమస్యల పరిష్కారం కోసం నగరంలో ప్రజాదర్బార్‌కు వెళుతున్న అంగన్‌వాడీలను అరెస్ట్ చేయడం విచారకరమని సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని ప్రజా పాలనలో తమ గోడును విన్నవించుకోవడానికి వెళుతున్న అంగన్‌వాడీలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని అన్నారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.శోభారాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు సంవత్సర కాలంగా వేతనాలు లేకుండా పనిచేశారని, అయినప్పటికి వాళ్ల వేతనం కోసం అడగటానికి వెళ్లిన వారిని అరెస్టులు చేయించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 4:ఎల్ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎ. నాగమణి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ పరిధిలోని కాలనీల అధ్యక్షులు, వెంచర్ల యాజమానులు, ప్లాట్ల దారులతో అనధికార లేఔట్ లో ఉన్న ప్లాట్లు లేఔట్ క్రమబద్ధీకరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. సెలవు దినాల్లో కూడా ఈ సేవలు ఉంటాయని, ఏమైనా సందేహాలు ఉంటే ఎస్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని, అన్‌లైన్ సదుపాయం లేని వారు అన్‌లైన్ పేమెంట్ పై అవగాహన లేనివారు ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ద్వారా అన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.

బాక్స్ డ్రైయిన్ పనులు వెంటనే చేపట్టాలి

హెచ్‌బీకాలనీలో బాక్స్ డ్రైయిన్ చేపట్టాల్సిన ప్రాంతాన్ని కార్పొరేటర్ ప్రభుదాస్,జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,

- పలు కాలనీల్లో ఎమ్మెల్యే 'బండారి' పర్యటన
- పలు అభివృద్ధి పనులు పరిశీలన
- అధికారులు ఆదేశాలు జారీ

మల్లాపూర్/కాప్రా, మార్చి 4: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎల్‌బీ నగర్‌జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జీ.శ్రీనివాసరెడ్డి స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను జడ్సీ దృష్టి తెచ్చారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ సమీపంలో పెండింగ్‌లో ఉన్న బాక్స్ డ్రైయిన్ పనులు వెంటనే చేపట్టాలని జడ్సీని ఎమ్మెల్యే, కార్పొరేటర్ కోరారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించిన జడ్సీ బాక్స్ డ్రైయిన్ పనులకు చేపట్టేందుకు సానుకూలంగా స్పందించారు.కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై, చేపట్టాల్సిన పనులపై ఎమ్మెల్యే, కార్పొరేటర్, ఇంజినీరింగ్ అధికారులతో జడ్సీ మాట్లాడారు. పనులు సకాలంలో చేపట్టి పూర్తి చేసేందుకు జడ్సీ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ ప్రభుదాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.జగన్, ఈఈ నాగేందర్, డీఈ బాలకృష్ణ, ఏ ఈ లింగారావు,స్థానిక నాయకులు చారి,బాలయ్య గౌడ్,రమేశ్,నిస్సార్ గౌరీ అహ్మద్, స్థానికులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ పనులు ఎమ్మెల్యే పరిశీలన

ఉప్పల్: వంతెన నిర్మాణ పనులు సత్వరం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. నాచారం భవానినగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న నాచారం పెద్దనాలాపై రూ.94 లక్షలతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్‌శేఖర్, అధికారులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అధికారులు నాలాకి అడ్డుగా ఉన్న తాగునీటిపైపు తొలగించాల్సిందిగా జలమండలి వారికి తెలియచేసిన కూడా రావడం లేదని చెప్పడంతో అప్పటికప్పుడు జలమండలి జీఎంతో మాట్లాడి తక్షణమే అడ్డుగా ఉన్న తాగునీటిపైపులైన్ తొలగించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంతెన నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్ డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, జలమండలి మేనేజర్ సిరాజ్,బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్ కార్యకర్తలు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

శామీర్‌పేట, మార్చి 4: కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించేలా కృషి చేయాలని కట్టమైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్

ఘట్‌కేసర్, మార్చి 4: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఆయా కాలనీల అసోసియేషన్ సభ్యులు మున్సిపల్ కమిషనర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు మేడపాటినగర్‌లో మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్ ఉన్నప్పటికీ పైపులైన్ లేనందున నూతన పైపు లైన్ ఏర్పాటు చేయాలని, 10 వ వార్డు పటేల్‌నగర్‌లో మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్ ఉన్నప్పటికీ పైప్ లైన్‌లేక పోవటంతో తాగు నీరు అందటం లేదని పేర్కొన్నారు. మెడ పాటి నగర్ కాలనీ లోని పార్క్ స్థలంలో బోరు వేసి సంపూ ఏర్పాటు చేయాలని కోరారు.రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఘట్ కేసర్ మున్సిపాలిటీలోని వివిధ కాలనీలో నీటి సరఫరా ఏర్పాటుకు నూతన పైపు లైన్లు, బోర్లు, సంపులు ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఈడబ్ల్యూఎస్ కాలనీ అధ్యక్షులు కేశవపట్నం ఆంజనేయులు పంతులు, జనరల్ సెక్రెటరీ శశిధరన్, సుబ్బారావు, సత్యనారాయణపాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

మేడ్చల్, మార్చి 4: బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు డీఈఓ తెలిపారు. పరీక్షల నిర్వహణకు 150 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో నాలుగు కేంద్రాలు, ప్రైవేటు సెక్టార్‌కు సంబంధించి ఐదు పరీక్షా కేంద్రాలు, మిగతా 141 పరీక్ష కేంద్రాలు ప్రైవేటు కళాశాలలో ఏర్పాటు చేశామన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 64,107 మంది, రెండో సంవత్సరం పరీక్షలకు 62, 316 విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణపై ప్రిన్సిపాల్ హిమైతుల్లా, సీనియర్ లెక్చరర్ విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలోని హైపవర్ కమిటీ పని చేస్తుందన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్లు 4 టీములు, సిట్టింగ్ స్క్వాడ్లు 5 టీములు పనిచేస్తున్నాయని తెలిపారు. వారితో పాటు డీఈసీ జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ నిర్వాహకులుగా ప్రిన్సిపాళ్లు వెంకటయ్య, నాగేందర్,ఉమాదేవి, అధ్యాపకులు ఉపేందర్, శోభారాణి లను నియమించినట్టు చెప్పారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ఉదయం 8:30 గంటల వరకు చేరుకోవాలని ఆయన సూచించారు. కాగా పరీక్షల నిర్వహణ నేపథ్యంలో రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ, ఎలక్ట్రిసిటీ శాఖ, ఆర్టీసీ శాఖలతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించామని తెలిపారు.

ఇంటర్ విద్యార్థులకు ఎమ్మెల్యే ఆల్ దిబెస్ట్

కాప్రా: ఉప్పల్ నియోజకవర్గంలో ఇంటర్మీడియేట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బెస్ట్ ఆఫ్‌లక్ చెప్పారు. ఇంటర్ విద్యార్థులు ఎలాంటి ఇతర ఆలోచనలు మనసులోకి రానీయకుండా, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఎమ్మెల్యే కోరారు. ఇంటర్మీడియట్ భవిష్యత్తుకు కీలకమైన మలుపు అని, పరీక్షలను బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే కోరుతూ వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలి

శామీర్‌పేట, మార్చి4 : అలియాబాద్ గ్రామంలో అక్రమ నిర్మాణాలు, రోడ్డుల ఆక్రమణలను అడ్డుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు అలియాబాద్ గ్రామ సభలో మంగళవారం గ్రామ ప్రత్యేక అధికారి గీతారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిధిలోని అలియాబాద్ రిక్వెస్ట్ బస్టాప్ నుంచి మజీద్‌పూర్ వరకు ఉన్న గ్రామ నక్ష రోడ్డును కొందరు కబ్జాకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రోడ్డును కాపాడాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటికే రెండు సార్లు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. హోడింగ్‌కు అనుమతులు ఏవిధంగా ఇచ్చారని అనుమతులు ఇచ్చే అధికారాలు పంచాయతీకి ఉన్నాయా ? పుట్‌పాత్‌ను ఆక్రమించి నిర్మించిన పట్టించుకోరా ? అంటు నిలదీశారు. గ్రామంలో వీధిదీపాలు ఏర్పాటు, చెత్త నిర్వాహణ, డ్రైనేజీల నిర్వాహణ సక్రమంగా చేపట్టి ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కంటం కృష్ణారెడ్డి, కుమార్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బండి రాంరెడ్డి, గోపి, రాజు, మాజీ డైరెక్టర్ మేడి మల్లేశ్, నాయకులు సంజీవరెడ్డి, రమేశ్, భిక్షపతి, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్, మల్లేశ్‌యాదవ్, అశోక్, బాలేశ్, యాదగిరి, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

అలియాబాద్ గ్రామ ప్రత్యేక అధికారి గీతారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మృతదేహం లభ్యం

మేడ్చల్: మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అత్వెల్లిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. 35 నుంచి 40 ఏండ్లలోపు ఉన్న వ్యక్తి అత్వెల్లిలో నేషనల్‌మార్ట్‌కు దగ్గరలో మృతదేహాన్ని కనుగొన్న స్థానికులు పోలీసు లకు సమాచారం అందించారు. మృతుడి ఒంటిపై తెల్లని టీ షర్ట్, నల్లని కాటన్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతుడి ఆచూకీ లభిస్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

కరాటే పోటీల్లో సర్కిల్ విద్యార్థులు ప్రతిభ

కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో కోచ్‌లు తదితరులు

చర్లపల్లి, మార్చి 4: విక్టరి షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్‌షిప్‌లో కుషాయిగూడకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. విశాఖపట్నం కోట స్టేడియంలో మాస్టర్ సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలలో అండర్ 14విభాగంలో మేఘన బంగారు, అండర్ 13విభాగంలో జహ్నవికి బంగారు, సబ్ జూనియర్ విభాగంలో లాస్యకు వెండి, అండర్ 9విభాగంలో బంగారు, అండర్ 12విభాగంలో విగ్నేష్‌కు వెండి, అండర్ 11విభాగంలో దిలీప్‌కు వెండి, అండర్ 14విభాగంలో వెండి, అండర్ 10విభాగంలో తేజుకు కాంస్య పతకాలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు రంగు మల్లిఖార్జున్‌గౌడ్, కరాటే కోచ్‌లు బాబురావు, సంజయ్,శ్రీనివాస్,వెంకటేశ్, ప్రసాద్‌గౌడ్, గౌతం, వెంకటేశ్, చైతన్య పాల్గొన్నారు.

ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక

ఎంపికైన మహేంద్రహిల్స్ హ్యాండ్‌బాల్ క్రీడాకారులు

ఘట్‌కేసర్, మార్చి 4: ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ క్రీడలకు అంకుషాపూర్ సమీపంలోని సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల హ్యాండ్ బాల్ స్పోర్ట్స్ అకాడమీ బాలికలు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ స్నేహలత తెలిపారు.

తమిళనాడులోని పెరియార్ యూనివర్సిటీలో ఈనెల 7వరకు జరుగనున్న క్రీడల్లో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కల్పన, జ్యోతి, అశ్విని, మహాత్మాగాంధీ యూనివర్సిటీ నుంచి అంజలి, రమ్య, అంకిత, కాకతీయ యూనివర్సిటీ నుంచి కావ్య, త్రివేణి, మీనాక్షి, నందినిలు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ పద్మ ని గుప్తా, కళాశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు ఎంపికైన క్రీడాకారులను అభినందించి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

పిల్లల్లో రక్తహీనత రాకుండా అవగాహన కల్పించాలి

మల్కాజిగిరి: అల్వాల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశవర్కర్స్ ,సిస్టర్స్ ,స్టాఫ్‌కు పిల్లలకు రక్తహీనత రాకుండా చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యాకేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు, గర్భిణులు, బాలింతలకు రక్తహీనత రాకుండా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రసవం తర్వాత బిడ్డకు తల్లిపాలు తాగించాలని తల్లులకు అవగాహన కల్పించాలని అన్నారు. ముక్తభారత్ అనీమియా లో భాగంగా చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు రక్తహీనతనం తగ్గించే దానిపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మరియ రాణి, ఎస్ అరుణ ,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఐటీలో అహిల్యాబాయిహోల్కర్ జయంతి

మేడ్చల్, మార్చి 4:గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సీఎంఆర్ ఐటీ కళాశాలలో మంగళవారం అహిల్యాబాయి హోల్కర్ జయంతిని అఖిల భారతీయ రాష్ట్రీయ షేక్షిక్ మహాసంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా డాక్టర్ సంపత్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జంగారెడ్డి,ప్రిన్సిపాల్ డా. మధుసూదన్‌రావు,డిపార్టుమెంట్ల హెచ్‌వోలు, డీన్‌లు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ సంపత్ కుమార్

భూ ఆరోగ్య కార్డుల పంపిణీ



ఆరోగ్య కార్డులను అందజేస్తున్న భూ శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజీత్

శామీర్‌పేట, మార్చి4: మండల పరిధిలోని ఉద్దెమర్రి గ్రామంలో ఇక్రిశాట్, లారస్ ల్యాబ్ ప్రాజెక్ట్ కింద మంగళవారం భూ ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. భూ శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజీత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నేల ఆరోగ్యం, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఉద్దమర్రి గ్రామానికి చెందిన 216 మంది, కేశవాపూర్‌కు చెందిన 120 మంది రైతులకు ఆరోగ్య నివేదికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ, ఇక్రిశాట్ అధికారులు, ఉద్దమర్రి గ్రామ రైతు సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి ఆంజనేయులు, ఆదర్శ రైతు మల్లారెడ్డి, కేశవపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

తీవ్రమవుతున్న సేవ్ గురుకుల్ ఉద్యమం

ఉత్తరాలను స్పీడ్ పోస్టులో పంపుతున్న పూర్వ విద్యార్థులు

ఘట్‌కేసర్,మార్చి4: గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవ్ గురుకుల్ ఉత్తరాల ఉద్యమంలో పూర్వ విద్యార్థులు సంఘటితమై అధిక సంఖ్యలో ముందుకు వస్తున్నారు. ప్రభుత్వంపై పోరాటానికి వెనుకడుగు వేసేది లేదని ఉద్యమాలకు సిద్ధమయ్యారు. సేవ్‌గురుకుల్ ఉద్యమంలో భాగంగా పూర్వ విద్యార్థి బంటు రమేశ్ మంగళవారం ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఉత్తరాలను స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రేమ్ కుమార్, వెంకటేశ్ ఈశ్వర్, కుమార్, ప్రసన్న, అంజనేయులు, లక్ష్మణ్, ఎష్వాల్, దేవేందర్, సురేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

రామంతపూర్,మార్చి 4: రామంతపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో సుప్రా ఫౌండేషన్ తరపున పేద విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మన్ గడ్డం సాయి కిరణ్ ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కాలేజీ ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం విద్యార్థులకు అందించామన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్న గడ్డం సాయికిరణ్

జర్నలిస్టు సంతోష్‌కు ఘన నివాళి



సంతోష్ గౌడ్ పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న జర్నలిస్టులు

కాప్రా/నేరేడ్‌మెట్,మార్చి 4: సీనియర్ జర్నలిస్టు కమల్ సంతోష్ గౌడ్ అకాల మృతి పట్ల టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి , కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. విజయ్‌కుమార్, కోశాధికారి రుద్రగౌని నర్సింగ్‌గౌడ్‌తో పాటు పలువురు జర్నలిస్టులు సంతోష్ గౌడ్ పార్థివ దేహానికి పూలమా వేసి ఘనంగా నివాళులర్పించారు. తక్షణ సహాయంగా రూ. 10వేలు అందజేశారు. ప్రెస్ అకాడమీ నుంచి తగిన ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టు చుక్క రమేష్, రమేష్ యాదవ్, సత్యం, రాము, వెంకటేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

రామంతపూర్ ,మార్చి 4: చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను మంగళవారం కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. చిల్కానగర్ డివిజన్లోని పలు బస్తీల్లో కాలనీలో సీసీ రోడ్లు , స్ట్రామ్ వాటర్ డ్రైన్లు ,కమ్యూనిటీ హాల్ లకు నిధులు కేటాయించాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. జోనల్ కమిషనర్‌ను కలిసిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్‌సీనియర్ నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి ,ముద్ధం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత

జాబ్ మేళాకు అనూహ్య స్పందన

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 4:జాబ్‌మేళాకు మహిళల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఫాక్స్‌కాన్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ నిర్వహించిన జాబ్‌మేళాలో 550 మంది మహిళలు పాల్గొన్నారు. అర్హత కలిగిన వారికి తమ సంస్థ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కంపెనీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అనంతరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, దివ్య,నాయకులు కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా రోడ్డు విస్తరణ పనులు

పోచారం,మార్చి4: పోచారం మున్సిపాలిటీ యంనంపేట్,ఇస్మాయిల్‌ఖాన్‌గూడ ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి,ఇటు రాంపల్లి చౌరస్తా నుంచి నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులు పదిహేను రోజులుగా జోరుగా జరుగుతున్నాయి. యంనంపేట్ సమీపంలోని ఓటర్ రింగ్‌రోడ్డు,వరంగల్ ప్రధాన రహదారికి ఈరోడ్డును లింక్ చేయనున్నారు. ఇప్పటి వరకు సింగిల్‌గా ఉన్న ఈ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరిస్తున్నారు. దీంతో ఈ రోడ్డుకు రెండు వైపులా ఉన్న చెట్లను, విద్యుత్ స్తంభాలను తొలగించి,పాతరోడ్డును పూర్తిగా తొలగించి తిరిగి కొత్తరోడ్డు నిర్మిస్తున్నారు. ఒక వైపు వాహనాలు వచ్చిపోయేందుకు ఏర్పాటు చేసి మరో వైపు రోడ్డు పనులను కొనసాగిస్తున్నారు. ఈరోడ్డు పనులు పూర్తయితే పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ,ఇస్మాయిల్‌ఖాన్ గూడ,యంనంపేట్,ప్రాంతాల వాహన దారులకు పెద్ద రోడ్డు సౌకర్యం ఏర్పడుతుంది. మరోవైపు ఔటర్ రింగ్‌రోడ్డు సర్వీస్‌రోడ్డు, వరంగల్ రోడ్డుకు వెళ్ళాల్సిన వాహనాలకు లింక్ రోడ్డు గా తయారవుతుంది.

పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు

నూతన నియామకం

ఉప్పల్,మార్చి 4: దళిత సంఘాల జేఏసీ నాచారం డివిజన్ కన్వీనర్‌గా నాచారం వీరారెడ్డి కాలనీకి చెందిన కరాటే శ్రీరామ్ నియమితులయ్యారు.ఈ మేరకు దళిత సంఘాల నాయకులు సమావేశం నిర్వహించి శ్రీరామ్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు నియామక పత్రాన్ని దళిత సంఘాల జేఏసీ వ్యవస్థాపకులు నల్ల రాధాకృష్ణ అందజేశారు. ఈనెల15న కాన్సీరామ్ జయంతి ఘనంగా నిర్వహించాలని తీర్మానించామన్నారు. డివిజన్ దళిత సంఘం పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

ఆర్థిక సాయం

బోడుప్పల్,: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని ఒకటో డివిజన్ క్రాంతి కాలనీలో అకాల మరణం చెందిన జయప్రద మృతదేహానికి స్థానిక మాజీ కార్పొరేటర్ బింగిజంగయ్య యాదవ్ మంగళవారం నివాళులర్పించారు. అనంతరం బీజెపై ఫౌండేషన్ తరపున రూ.10వేల ఆర్థిక సాయాన్న